SN – 126

I Semester B.A./B.Sc./B.Com./B.B.M./B.H.M./B.C.A./B.Sc. (FAD)
Examination, November/December 2013
(Freshers Scheme) (2013-14 and Onwards)
LANGUAGE TELUGU (Paper – I)
Classical Poetry, Prose and Grammar

Time : 3 Hours Max. Marks : 100

I. క్రింది పద్యములలో **ఒకదానికి** భావము వ్రాయునది. **8**

1) కరువున బోసిరో ! విధుని కాంతి సుధాబ్ధి తరంగదెచ్చి గం
డరు వొనరించిరో ! హరు జటాస్థలికిందొడవైన మేటి పె
న్నురువున జేసిరో ! యన మనోజ్ఞ సితచ్ఛవి నుల్లసిల్లు సుం
దర తురగోత్త మంబుదవుదవ్వుల గాంచిరి చారులోచనల్.

2) మునుమును బుట్టినాకు నొక ముద్దుల పట్టి, యతండు పుట్టియే
డెనిమిది నాళ్ళపాటిగల డింతియ పూరియు మేయ నేర డే
జని కడుపార జన్నుడిపి చయ్యన వచ్చెదనన్ను బోయిర
మ్మని సుకృతంబు గట్టికొనవన్న ! దయాగుణముల్ల సిల్లగన్.

II. క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలను వ్రాయునది. **(3×5=15)**

1) శతపుత్రులు గల ధన్యులకైననవిష్టుడగు తనూజుడు గలడే.

2) గరువంబుగ నొక్కటి నిశ్చయింపుమా !

3) నీదు తలగాచెన్ ధర్మ మీ ప్రొద్దు.

4) అంగట్లో అన్నీ ఉన్నా వాడినోట్లో మాత్రం శని.

5) గ్రుడ్డి వారందరూ చూపులేని వారు గారు.

6) అతడు నిజమైన మానవతావాది.

III. బకాసుర వధ వృత్తాంతమును వివరించునది. **14**

లేదా

విశాలాక్షి విశ్వనాథులు వ్యాసుని శిక్షించిన విధమును తెలుపునది.

P.T.O.

IV. గోపు సత్యనిష్ఠను వర్ణించునది. 14

**లేదా**

వినత కద్రువల మాత్సర్యమును వివరించునది.

V. తెలుగు సామెతలలో అత్తాకోడళ్ళ ప్రాముఖ్యమును వివరించునది. 14

**లేదా**

కవిత్వాభిరుచుల గురించి తెలియజేయునది.

VI. వేమన మానవతావాది – చర్చించునది. 14

**లేదా**

కన్ను ప్రాణికి ప్రధానమైనది – చర్చించునది.

VII. a) క్రింది వానిలో **మూడింటికి** వ్యాకరణ కార్యములు వ్రాయునది. **(3×4=12)**

1) ప్రల్లదమాడి
2) బాధయొనర్చు
3) అమ్మాట
4) వేల్పుటావు
5) తోరపు భీతి
6) నెమరువెట్టు

b) క్రింది పద్యపాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, అది ఏ **పద్యపాదమో** తెలుపునది. 4

శ్రీ నటియింప గై సడిలి వ్రేకనిచన్నులు పాలవంకలై

c) క్రింది పద్యము నందలి **అలంకారమును** వివరించునది. 5

పడిన యామిషంబు పక్షుల పేక్షించు
నట్లు, పురుషహీన యయిన యువతి
జూచి యెల్లవారు జులుక నపేక్షింతు
రిడియు బాపమనక హీనమతులు.